RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం


తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 294 మంగళవారం 08 జులై 2025 పేజీలు : 10 వెల రూ. epaper.manasakshi.in

## రోడ్ల మీద మటన్ వ్యాపారులను నిరోధించండి..!





## ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి

- క్రీడా వసతులకు నిధులు కేటాయించండి
- 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం
- కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు సిఎం వినతి

మిగతా 2లో

న్యూఢిల్లీ,మన సాక్షి

ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి.. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ,

## పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

**వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం**
**వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాదమన సాక్షి

ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ

మిగతా 2లో



## తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

**అందుకే సెంటిమెంట్ రెచ్చగొట్టే యత్నం- కెటిఆర్ తీరుపై మండిపడ్డ విప్ ఆది శ్రీనివాస్**

హైదరాబాద్,మన సాక్షి

తెలంగాణలో ఇక పుట్టగతులు లేవని గ్రహించిన బిఆర్ఎస్ మరోమారు సెంటిమెట్ అస్త్రంతో ప్రజలను రెచ్చగొట్టే పనిలో పడిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన దెబ్బకు భారత రాష్ట్ర సమితి తెలంగాణ విలవిల్లాడుతోందని అన్నారు. దీంతో దిక్కుతోచక సెంటిమెంట్ అస్త్రాన్ని తీసుకురావడానికి

మిగతా 2లో





## ఎక్కడికి వెళ్లిన మనుషులను చంపడమేనా

- పల్నాడుపర్యటనలో ముగ్గురుని పొట్టన పెట్టుకున్న జగన్
- నెల్లూరుపర్యటనలో మండిపడ్డ మంత్రి లోకేశ్

నెల్లూరు,మన సాక్షి

ప్రతిపక్షంలో ఉన్నా మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డిలో మార్పు రాలేదని, ఇప్పటికీ హెలికాప్టర్లలోనే తిరుగుతున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం నెల్లూరు పట్టణ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి సమన్వయ సమావేశం నిర్వహించారు.

వల్లభనేని

## వంశీకి అస్వస్థత

**ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు**


2లో

## అబద్దాలతో సిఎం కాలక్షేపం

- ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం
- ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్


మిగతా 2లో

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

మిగతా 2లో పేజీలో

- మరో 8మంది ఆచూకీ లేక బంధువుల ఆందోళన
- అవశేషాలను జల్లెడపట్టి డిఎన్ఎ టెస్టుకు పంపిని అధికారులు
- నేడు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందం పర్యటన



సంగారెడ్డి,మన సాక్షి పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు దుర్ఘటన జరిగి ఎనిమిది రోజులు దాటినా ఘటనా స్థలిలో రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. ఈ పేలుడు ఘటనలో ఇప్పటి వరకు 42 మంది మృత్యువాత పడ్డారు. ఇంకా ఎనిమిది మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఐలా భవన్ వద్ద ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి



(మొదటి పేజి (తరువాయి)

విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని
సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

## తెలంగాణలో బిఆర్ఎస్‌కు దిక్కులేదు

ప్రయత్నిస్తోందని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ.. భారత రాష్ట్ర సమితిని విమర్శిస్తే తెలంగాణను విమర్శించినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ రాష్ట్రంలో బిహార్ తరహా సంస్కృతిని తీసుకువస్తున్నారని ఆక్షేపించారు. అయితే భారత రాష్ట్ర సమితి నేతల ఆటలు సాగవన్నారు. భారత రాష్ట్ర సమితి వద్ద ఉన్న అన్ని అస్త్రాలు అయిపోయాయని అందుకే తెలంగాణ సెంటిమెంట్‌ను ముందుకు తెచ్చారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో చర్చకు రమ్మని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ చేస్తే కేటీఆర్ పారిపోయారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కేటీఆర్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసభ్య పదజాలంతో తిడుతూ మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. మంత్రిగా పనిచేసిన వ్యక్తికి మాట్లాడే తీరు రాకపోతే ఎలా అన్నారు. తిట్ల దండకం మేమూ చేయగలమని అన్నారు.

## పాశమైలారంలో కొనసాగుతున్న రెస్క్యూ

పడిగాపులు కాస్తున్నారు. ఇక ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిలో 18 మంది వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో 143 మంది ఉండగా 61 మంది ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. మొత్తం 14 మంది కార్మికులు ఆస్పత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటికే 70కి పైగా మానవ అవశేషాలను డీఎన్ఏ రిపోర్టు కోసం అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కాగా.. సిగాచి పరిశ్రమను సందర్శించిన హైలెవల్ కమిటీ- ప్రభుత్వానికి ఓ నివేదికను సమర్పించింది. ఈ కమిటీ సభ్యులు గత శుక్రవారం ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాదం జరిగిన సమయం, కార్మికులు ఎంత మంది ఉన్నారు,

పేలుడు జరగడానికి గల కారణాలపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలతో మాట్లాడారు. అలాగే పరిశ్రమలో భద్రతా ప్రమాణాలపై కంపెనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. చివరకు సేఫ్టీ రూల్స్ పాటించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు- ప్రాథమికంగా నిర్ధారించిన కమిటీ సభ్యులు ఆ మేరకు ప్రభుత్వానికి నివేదికను అందజేసింది.పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఆచూకీ లభించని కార్మికులు ఏమయ్యారో తెలియని పరిస్థితి. రెస్క్యూ బృందాలు కర్మాగారంలో భవనాల శిథిలాల తొలగింపు వేగవంతం చేసినా ఫలితం దక్కడం లేదు.

# ఖేల్ ఇండియా పోటీలను తెలంగాణలో నిర్వహించండి



అంతర్జాతీయ క్రీడాపోటీల నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కోరారు. 'ఖేలో ఇండియా', '40వ జాతీయ క్రీడలు' నిర్వహణకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియా' కింద శిక్షణ, వసతుల అభివృద్ధికి నిధులివ్వాలి. జాతీయ క్రీడల్లో పాల్గొనేవారికి రైలు ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.మన్‌సుఖ్ ఎల్.మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ-లో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఈవెంట్లు- తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు. ఇకపోతే మంగళవారం కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉండనున్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- కానున్నారు. రక్షణ శాఖ భూముల బదలాయింపు, రాష్ట్ర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విషయంలో జరుగుతోన్న జాప్యంపై ఆయనతో చర్చించనున్నారు. అనంతరం ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై ఈ ఏడాది కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎరువుల సరఫరా అంశంపై మాట్లాడనున్నారు. ఆ తర్వాత రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయడం, కొత్త ప్రాజెక్టులు, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వంటి అంశాలపై చర్చించనున్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

నిజామాబాద్,జూలై7 తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు.

నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్బంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం



హైదరాబాద్,జూలై7: సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు- గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు- తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు.

# వల్లభనేని వంశీకి అస్వస్థత

విజయవాడ,జూలై7: వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. సోమవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. అనంతరం శ్వాస తీసుకోవడంలో వంశీ ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని గుర్తించిన కుటు-ంబ సభ్యులు, సన్నిహితులు వెంటనే ఆయన్ని విజయవాడలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వంశీకి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించినట్లు- తెలుస్తుంది. మరికొద్ది రోజుల పాటు- ఆయనకు చికిత్స అందించాల్సి ఉంటు-ందని వంశీ కుటు-ంబ సభ్యులకు వైద్యులు స్పష్టం చేసినట్లు- సమాచారం. అయితే ఈ అంశంపై వైద్యులు అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి వ్యవహారంలో కీలక సాక్షి సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ ఏడాది ఫిబ్రవరి 13వ తేదీన వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. వంశీపై 11 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో ఆయనకు బెయిల్ మంజూరయింది. దీంతో 137 రోజుల తర్వాత వల్లభనేని వంశీ ఇటీ-వల జైలు నుంచి విడుదలయ్యారు. అదీకాక అక్రమ మైనింగ్ కేసులో వంశీకి ఏపీ హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఇద్దరు వ్యక్తుల షూరిటీ-తోపాటు- వారానికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు రావాలంటూ వంశీకి కోర్టు కండిషన్ బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

వారసత్వ హక్కుల

# పత్రంగా రిజిస్ట్రేషన్

అమరావతి,జూలై7: ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులోభాగంగా గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో నామమాత్ర ఫీజుతో.. వారసత్వ భూముల సక్సెషన్ రిజిస్ట్రేషన్లు త్వరలో ప్రారంభించేందుకు సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. చర్యలను వేగవంతం చేసింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్ధారించిన మార్కెట్ విలువ ప్రకారం సదరు ఆస్తి విలువ రూ. 10 లక్షల లోపు ఉంటే.. రూ. 100, అంతకంటే ఎక్కువ ఉంటే రూ. 1000 ఫీజును స్టాంపు డ్యూటీ కింద తీసుకోనున్నారు. ఇప్పటికీ దీనిపై సిఎం అంగీకరించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో అనాలోచితంగా ప్రవేశపెట్టిన దస్తావేజుల రిజిస్ట్రేషన్ గందరగోళానికి దారితీసింది. కానీ ప్రస్తుతం వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ చేస్తారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరగనుంది. అందుకోసం డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఆస్తి యజమానులు మరణించిన అనంతరం వారసులకు సంక్రమించే వాటికి మాత్రమే గ్రామ లేదా వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేస్తారు. తల్లిదండ్రులు మరణించిన అనంతరం వారసత్వంగా వచ్చే ఆస్తులను వారసులు.. తహసీల్దారుకు దరఖాస్తు చేసి, కాగితాలపై రాసుకుంటున్నారు. అయితే వీటికి మ్యుటేషన్లు జరగడం లేదని.. తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పలుమార్లు తిప్పుతున్నారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. గత ఒక్క ఏడాదిలో 55 వేలకు పైగా ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయి. అదీకాక.. తమ ఆస్తికి ఎందుకు రిజిస్ట్రేషన్ చేయించాలనే ఉద్దేశంతో పలువురు ఉంటున్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న రెవంత్ సర్కార్..!



గోదావరిఖని,జూలై 07,మన సాక్షి:
కాంగ్రెస్ పాలనలో పంటపోలాలకు సాగునీరు అందక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు...రెవంత్ సర్కార్ రైతులను అరిగొస పెడుతూ వారి కళ్లలో కన్నీరు నింపుతున్నారని కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి నీళ్లను ఎత్తిపోసి పంటపోలాలకు సాగునీరు అందించాలని లేదంటే నీల్ల కోసం మరో ఉద్యమం చెస్తమని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు... కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎంత గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో రెండు ఫిలర్లు కుంగయని సాకుచూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడంలేదన్నారు. కేవలం కేసీఆర్ ను బాదనాం చేయాడానికే బిఆర్ఎస్ పార్టీ పై బురదచల్లడానికి రైతులకు సాగునీరు అందించక ఇబ్బందులు పెడుతున్నరని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని లేదంటే మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సింగరేణి సంస్దను పైవేటీకరణ చేసేందుకు కుట్రలు చేస్తున్నరని, ఈ నెల 9 న కార్మిక సంఘాల జె.ఎ.సి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మేకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, బోడ్డు రవీందర్ నారాయణదాసు మారుతి నీరటి శ్రీనివాస్ పిల్లి రమేష్ మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి సట్టు శ్రీనివాస్ దొమ్మేటి వాసు ఇరుగురాళ్ల శ్రావన్ జిట్టవేన ప్రశాంత్ బుర్ర వెంకటేష్ కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ చింటూ యాసర్ల తిమ్మెతి రామరాజు కిరన్ జీ నిమ్మరాజుల రాజు బచ్చాల రాములు కర్రీ ఓదేలు రాయమల్లు పాల్గొన్నారు.

## నూతన బిజెపి అధ్యక్షుడిని కలిసి భాస్కర్ రెడ్డి..!



కూకట్ పల్లి, జులై 07,మన సాక్షి:
తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడిగా రామచంద్ర రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో రామచంద్ర రావు అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత..!



కోటగిరి, జులై 07, మన సాక్షి :
పోతంగల్ మండలం కొడిచెర్ల మంజీరా శివారు నుంచి రాత్రి సమయంలో మహారాష్ట్ర ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 8 ట్రాక్టర్లు, డ్రైవర్లు ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సునీల్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పెండింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలి



శేరిలింగంపల్లి,జులై 07,మన సాక్షి:
శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్, లింగంపల్లి, పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు, డ్రైనేజీ పైప్ లైన్, వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్ . కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు.
ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు, పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్, పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు, అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.చెరువుల సుందరీకరణ, పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, యుబిడీ మేనేజర్ విక్రమ్ చంద్ర, యూబిడి డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, యుబిడీ ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ, యుబిడీ సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష..!



గోదావరిఖని,జూలై 07,మన సాక్షి:
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్, డ్రైవ్ లో దొరికిన 10 మందిని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా వారికి 16,000 రూపాయల జరిమానా విధించారు. వీరిలో ఇద్దరు వ్యక్తులు ను రెండవసారి పట్టుబడిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధించారు.కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.

## గుంతలు పూడ్చండి బాబోయ్..!



కల్లూరు,జులై 07,మన సాక్షి:
పట్టణంలోని మధిర రోడ్లో ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు.మధిర రోడ్లో ప్రమాదకరంగా నిత్యం ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరిగా మారిన పెద్ద గుంతలు వాహనాలు, ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, లారీలు, బస్సులు వందలాది సంఖ్యలో తిరిగే ఈ రోడ్లో గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. కొందరు కిందపడి గాయాల పాలవుతున్నారు. గుంత పక్కన గట్టులాగా మారిన తారు రోడ్డు,గుంతలలో వర్షపు నీరు చేరుకుని ఇబ్బందిగా ఉంది. రాత్రి పూట మరీ ప్రమాదకరంగా ఉంది. సంబంధిత ఆర్అండ్ బీ అధికారులు వెంటనే స్పందించి గుం తలు పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు..!

- మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య



మిర్యాలగూడ, జూలై 07, మన సాక్షి:
ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య హెచ్చరించారు. సోమవారం మండలంలోని ఆలగడప గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు పేర్కొన్నారు.ట్రాక్టర్ డ్రైవర్ పోలీసులను చూసి ట్రాక్టర్ ట్రాలీ వదిలి ఇంజన్ తో పారిపోయాడని, విచారించగా అదే గ్రామానికి చెందిన డ్రైవర్ జగన్,యజమాని పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



నాచారం,జులై 07,మన సాక్షి:
ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. హబ్సిగూడ లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు నాగులపల్లి కేశవ్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి అనంతరం ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం సిహెచ్ లక్ష్మీ నారాయణ మాదిగ, వంగూరి నర్సింగరావు కంచె మనోహర్, సుద్దాల నాని, మధు, రాజు, సైదులు, బబ్బి కనకరాజు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వీల్ చైర్ పంపిణీ



నాచారం,జులై 07,మన సాక్షి:
దివ్యాగునికి శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ ఆధ్వర్యంలో వీల్ చైర్ ను అందించింది. నాచారం కు చెందిన దివ్యంగుడైన బోట్ల పెంటయ్య కు వీల్ చైర్ అవసరాన్ని గుర్తించిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పసుమర్తి రవి సహకారంతో పెంటయ్య కు వీల్ చైర్ ను అందించారు. తన అవసరాన్ని గుర్తించి సహాయం చేసిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం నాచారం కమిటీ సభ్యులకు ఈ సందర్భంగా పెంటయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి రమేష్, భాస్కర్, మహేష్, సకినాల రమేష్, గంప చంద్ర శేఖర్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు హర్షణీయం



శేరిలింగంపల్లి,జులై 07,మన సాక్షి:
డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణా ల పై ప్రభుత్వం వడ్డీ మాఫీ చేయ డం హర్షణీయమని చందాన గర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమ వారం చందానగర్ వేముకుంట మహిళా భవన్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సమాఖ్య సభ్యులు,టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు నగరంలోని మహిళలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఉద్ఘాటించారు.

# మంచినీటి ఎద్దడ తీర్చాలి



గోదావరిఖని టౌన్,జూలై 07,మన సాక్షి:రామగుండం మున్సి పల్ కార్పొరేషన్ పరిధి లోని 26వ డివిజన్ మార్కండేయ కాలనీ వాసులు త్రాగు నీరు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సిపిఐ నగర కార్యదర్శి కే కనకరాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. గత మూడు రోజులుగా మున్సిపల్ అధికారులు వాటర్ సప్లై చేయకపోవడం వల్ల ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటిని వెంటనే సప్లై చేయకపోతే కాలనీ ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా బి సి హాస్టల్ లైన్, సిద్ధి వినాయక వీధి ప్రజలు నీటి ఎద్దడినీ ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి మార్కండేయ కాలనీ కి మంచినీటిని సప్లై చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కల్లూరు,జులై 07,మన సాక్షి:
మాదిగల ఆత్మగౌరవం కాపాడింది మంద కృష్ణ మాదిగ అని, నేను మాదిగని ధైర్యంగా చెప్పుకునే స్థాయికి మాదిగ జాతిని తీసుకొచ్చింది మందకృష్ణ మాదిగ అని ,ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ,ఉద్యోగ నియామకాల్లో ఎస్సీ ఉప కులాలు నష్టపోతున్నాయని, కేవలం ఒకే సామాజిక వర్గం 59 ఉపకులాల రిజర్వేషన్లను అనుభవిస్తున్న నేపథ్యంలో వర్గీకరణ అమలు చేసి అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించాలని జూలై 7 1994 వీధిమూడి గ్రామంలో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్సీను స్థాపించి నేటికీ 31 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాలు మాదిగల దైవం మందకృష్ణ మాదిగ జన్మదినం వేడుకలు, కల్లూరు మున్సిపాలిటీ పరిధి శాంతినగర్లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ,ఎం జె ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# కార్యదర్శి విజయ్ కిషోర్ కి పదోన్నతి వీడ్కోలు



కుల్కచర్ల, జూలై 07,మన సాక్షి: మార్కెట్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఒక బాధ్యతలు వ్యవహరిస్తున్న విజయ్ కిషోర్ పదోన్నతి పై వెళ్లడంతో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ఆధ్వర్యంలో విజయ్ కిషోర్ కి వీడ్కోలు పలుకుతూ ఇన్చార్జి కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన సారంగ పాని కి ఆహ్వానం పలుకుతూ.. నూతన మరియు మాజీ కార్యదర్శులకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు మాట్లాడుతూ.... ఉద్యోగరీత్యా కార్యదర్శిగా తన బాధ్యతలు నెరవేర్చుకుంటూ తోటి సమాజానికి మరియు సహ ఉద్యోగులతో సహన శీలితో మెలిగీ సోదర భావం కలిగి ఉండడం సహ ఉద్యోగులు మరియు మార్కెట్ కమిటీ సభ్యులు విజయ్ కిషోర్ అందించినటువంటి సేవలు మరువలేనిమని కొనియాడారు. అలాగే మరింత ఉన్నత పదవులు చేపట్టి తన ఉద్యోగానికి పుట్టిన పురటి గడ్డకు వన్నె తీసుకు వస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ , డైరెక్టర్లు మరియు ట్రేడర్స్ నెంబర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



నారాయణపేట టౌన్, జూలై 07, మన సాక్షి:ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫి ర్యా దు ల కు ప్రాధాన్యతనిస్తూ వేను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 30 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పెషల్ ఆఫీసర్ లు మండలం లో మధ్యన భోజనం తనకి చేయాలని సూచించారు. మండలంలో రివ్యూ నిర్వహించలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

గోదావరిఖని,జూలై 07,మన సాక్షి:
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయన వెంకటస్వామి తెలిపారు. పర్యావరణం పై దుష్ప్రభావం పడకుండా చెత్త రీసైకిలింగ్ పటిష్టంగా చేపట్టాలన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గౌతమి నగర్ లో డ్రై రీసోర్స్ సెంటర్ , కంపోస్ట్ యారర్డ్ ను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే తడి చెత్త , పొడి చెత్తగా వేరు చేసి ఇస్తే రీ సైకిలింగ్ ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అన్నారు. అంతకుముందు హనుమాన్ నగర్ ప్రాంత వ్యాపారస్థులకు ట్రేడ్ లైసెన్స్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కుక్క కాటు నుండి తప్పించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలపై గోదావరి చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఆ తరువాత మేడిపల్లి రైతు వేదిక వద్ద వన మహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అన్నపూర్ణ కాలనీ లో గోదాలపి చిత్రీకరిస్తున్న సందేశాత్మక చిత్రాలను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో కొనసాగుతున్న పనులను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా



నగర పాలక సంస్థ ఎ ఇ తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కిరణ్ , కుమారస్వామి , హెల్త్ అసిస్టెంట్ సంపత్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ శ్వేత , వార్డు అధికారులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కుల్కచర్ల, జూలై 07,మన సాక్షి:
మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ జానకి ఆదేశాల మేరకు సురక్ష పోలీస్ కళాబృందం,మహబూబ్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బసప్ప సమక్షంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా సురక్ష పోలీస్ కళాబృందం మరియు ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ "జీవితంలో ఉన్నతంగా జీవిస్తూ,మీ కుటుంబానికి అండగా ఉంటూ, సమాజానికి మేలు చేయాలనుకనే మీలాంటి యువతకు,అవరోధంగా లేదా అడ్డుపడే నాలుగు అంశాల గురించి" విద్యార్థి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగినదని అన్నారు.అందులో ఒకటి ప్రేమ, రెండు బాల్య వివాహాలు,మూడు పోక్సో కేసులు మరియు నాలుగు మత్తు పదార్థాలకు బానిస కావడం. విద్యార్థులు ఎవరు కూడా ఈ వయసులో ప్రేమ జోలికి వెళ్లకుండా ఉపాధ్యాయులు చెప్పినా పాఠాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని బుద్ధిగా చదువుకోవాలని సూచించారు.అలాగే ప్రేమ అనే ముసుగులో పడకుండా,యుక్త వయస్సు రాకుండానే వెల్లిపోయి ఎవరికి తెలియకుండా పెళ్లిళ్లు చేసుకోవడం వలన మీ జీవితాన్ని స్వయంగా మీరే నాశనం చంసుకుంటున్నారని అన్నారు. అలాంటి వారిపై ఫోక్సో కేసులు నమోదు చేసి చట్టపరమైన శిక్షలు వేయిస్తున్నామని హెచ్చరించారు. అలాగే మీకు తెలిసిన వారిలో ఎవరికైనా బాల్య వివాహం చేయదలుస్తుంటే వెంటనే 1098 కి కాల్ చేసి వివరాలు తెలుపవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నవపేట ఎఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా రైతు కూలీలతో ముచ్చట..!



కల్లూరు,జులై 07,మన సాక్షి:
మున్సిపాలిటీలో కప్పల బంధం వార్డ్ నందు సోమవారం వ్యవసాయ మహిళా రైతు కూలీలను కలుసుకొని వారితో కాసేపు ముచ్చడించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.మధ్యాహ్నం భోజనం సమయం కావడంతో వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీల ను చూసి ఆగి వారితో ముచ్చటించారు. ఈ క్రమం లో రైతు మహిళా కూలీల భోజనం అభిమాన నాయకునికి పెట్టారు వారి చూపిన మామ కారానికి వారితో కలిసి భోజనం చేసారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు,
ప్రత్యేకంగా మహిళలకు అందుతున్న పథకాలు గురించి ప్రతి ఒక్క మహిళను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆళ్లకుంట నరసింహారావు, బాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీ తండ్రులు, కల్లూరు పట్టణం, మండలం, కప్పలబంధం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూపర్ బ్రెయిన్ యోగ' అంశం పై కార్యశాల



భీంగల్, జులై 07,మన సాక్షి
భీంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవార్డు గ్రహీత, ఇటీవల గుంజీళ్ళ మాస్టారుగా ప్రసిద్ధి గాంచిన అందె జీవన్ రావు "సూపర్ బ్రెయిన్ యోగ" అంశంపై కార్యశాల నిర్వహించినారు.మన దేశంలో పాఠశాలలలో విద్యార్థులచే గుంజీలు తీయించడాన్ని శిక్షగా పరిగణించడం వలన ఈ పద్ధతి కనుమరుగవుతున్న తరుణంలో గుంజీలు తీయడం అనేది పాశ్చాత్య దేశాలలో "సూపర్ బ్రెయిన్ యోగ" అనే ఆధునిక పేరుతో ప్రాచుర్యంలోకి వచ్చిందని అందె జీవన్ రావు తెలిపినారు. సూపర్ బ్రెయిన్ యోగ అనేది గుంజీల మెరుగైన విధానమని, క్రమ పద్ధతిలో సూపర్ బ్రెయిన్ యోగా చేయడం ద్వారా మెదడు చురుకుదనం పెరిగి జ్ఞాపకశక్తి మెరుగుపదుతుందని తాజా పరిశోధనలు తెలియజేస్తున్నాయని, ఆ పరిశోధనా వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు.తాను రాష్ట్ర, అంతర్జాతీయ సదస్సులలో "సూపర్ బ్రెయిన్ యోగ" అంశంపై సమర్పించిన పరిశోదనా పత్రాల ప్రతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ విల్సన్ కు అందజేసినారు.అందె జీవన్ రావు పదవీ విరమణ చేసి పది సంవత్సరాల తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే సూపర్ బ్రెయిన్ యోగా అంశపై పరిశోధన కొనసాగిస్తూ రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వామి,గట్టు ఈశ్వర్, రాజ్ కుమార్ మరియు వాసుదేవ్ పాల్గొన్నారు.

# నూతనంగా సీఐ సుబ్బారావుకు శుభాకాంక్షల వెల్లువ..!



కూకట్ పల్లి, జూలై 07,మన సాక్షి.
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావును కలిసి వారిని శాలువాతో సన్మానం చేసి అభినందించారు. సిఐ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్, కొండలరావు, కిషోర్, శ్రీధర్, సూర్యనారాయణ తదితరులు కలిశారు. అధ్యక్షులు పురంధర్ రెడ్డి సిఐకి వివేకానంద నగర్ డివిజన్ ఎస్సై చంద్రశేఖర్ కి రామకృష్ణ ఎస్సై డీన్ కు శాలువాలతో సన్మానం చేసి వారికి పేరుపేరునా అభినందనలు తెలిపారు.

## పని గంటల జీవో రద్దు చేయాలి



శివంపేట,జూలై 07,మన సాక్షి:
పనిచేస్తున్న కార్మికుల పెంచడం మరి అన్యాయమని మెదక్ జిల్లా సిఐటియు అధ్యక్షులు మహేందర్ రెడ్డి అన్నారు మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేటలో ఆయన మాట్లాడుతూ 8 గంటల పనిని 10 గంటలకు పెంచడము మరి అన్యాయం అని ఆయన విమర్శించారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వము కార్మికుల క్షమా దోపిడీని చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మికుల పని దినాలను 10 గంటలకు పెంచడము సిగ్గుచేటని వెంటనే ఎనిమిది గంటల పని దినాన్ని నిర్ణయించాలని ఆయన అన్నారు. 8 గంటల పని దినాలను రాష్ట్ర ప్రభుత్వం ఆ జీవోను రద్దు చేయాలని కూడా ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు కార్మికుల శ్రమ దోపిడీకి గురై అవకాశం ఉందని వారిని శ్రమ దోపిడీ చేయడం కోసమే జీవో పెంచారని ఆ జీవన వెంటనే రద్దు చేయవలసిన అవసరం ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన డిమాండ్ చేశారు ఆయన ముందుగా మండల కేంద్రమైన శివంపేట తాసిల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు కార్మికులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మొహరం పీర్ల పండుగ వేడుకలు



శివంపేట,జులై 07,మన సాక్షి:
మెదక్ జిల్లా శివంపేట మండలం లోని పెద్ద గొట్టిముక్కల గ్రామంలో పదవరోజు సందర్భంగా పీర్ల పండుగ మొహరం వేడుకలు సందర్భంగా ఘనంగా గ్రామంలో హిందూ ముస్లిం మహిళలని భేదం లేకుండా అందరూ కలిసి మెరిసి అందరూ మహిళలు మొహరం పీర్ల లకు డట్టీలు ఊదు బెల్లం తమ తమ మొక్కలను చెల్లించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు పెద్ద గొట్టిముక్కల గ్రామంలో మొహరం పీర్ల పండుగ వేడుకలు ఘనంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు కుల మతాలకతీతంగా మహిళలు హిందువులు ముస్లింలు కలిసి మొహరం పీర్ల పండుగ వేడుకలు జరుపుకున్నారు.

## శివంపేట,గూడూర్ గ్రామాల్లో మొహరం పండుగ



శివంపేట,జూలై 07,మన సాక్షి:
మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేటలో గూడూరు శివంపేట గ్రామాల్లోని పీరులను భారీగా ఊరేగించారు. మొహరం పండుగ సందర్భంగా హిందూ ముస్లింలు మహిళలు తమ తమ మొక్కలను చెల్లించుకొని దటీలు కుడుకలు ఊదు బెల్లం తమ తమ మొక్కలను చెల్లించుకున్నారు 8వ రోజు సందర్భంగా శుక్రవారం నాడు తెలంగాణ సాంస్కృతికి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 10వ రోజు స్థానిక పెద్ద చెరువులో పేర్లను నిమజ్జనం చేస్తారని మొహరం పండుగ వేడుకలు ఘనంగా ముగిస్తాయని నిర్వాహకులు షేక్ అబ్దుల్ అజీజ్. షేక్ సల్మాన్. షేక్ అరఫత్. యాసీన్. గూడు సాబ్. హమీద్. గోరెమియ. ఎండి ఖదీర్. ఎండి ఆన్సర్. వారు తెలిపారు

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, జులై 07,మన సాక్షి:
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి




గోదావరిఖని,జూలై 07,మన సాక్షి :
కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని, ఇట్టి సమ్మెకు సిపిఐ మద్దతు తెలుపుతుందని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఆయన మాట్లాడుతూ కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం వంద సంవత్సరాల నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడాన్ని సిపిఐ వ్యతిరేకిస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను భవిష్యత్తులో అమలు చేస్తే వేతన కమిటీ లు ఉండవని, పని గంటలు ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచుతారని, అలవెన్సులు, బోనస్ లు రద్దు అవుతాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి, తక్కువ జీతానికి కాంట్రాక్టు కార్మికుల ను పెట్టుకుని వెట్టి చాకిరీ, శ్రమ దోపిడి జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, సిరిసిల్ల మల్లేష్, పడాల కనకరాజు,చిలుముల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన



నేలకొండపల్లి, జులై 07,మన సాక్షి:
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో రాష్ట్రంలోనే పాలేరు నియోజకవర్గం రోల్ మోడల్ గా నిలుస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్నాయక్ పేర్కొన్నారు. మండలంలోని కోనాయిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సోమవారం శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు డివిజన్ లో నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కు లబ్దిదారులు రుణపడి ఉంటారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కు సొంత ఇళ్లు కల నెరవేరుతుందని అన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఒక్క ఇళ్లు కూడ నిర్మించలేదని అన్నారు. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఏ ఎన్నికలు వచ్చినా ప్రజలు కాంగ్రెస్ ను ఆశ్వీరదించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ, పాపయ్య, మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి. మాజీ ఉపసర్పంచ్ వడ్లమూడి నర్సయ్య, కొమ్మినేని విజయ్ బాబు,వడ్లమూడి ప్రసాద్, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక



నేలకొండపల్లి, జులై 07మన సాక్షి :
మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటిని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కొత్తకొండ వెంకటేశ్వరరావు, కార్యదర్శి గా మౌలానా, కోశాధికారి గా రామగిరి రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలు తీర్మానాలను అమోదించారు. నూతన కమిటి కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్, గౌరవ సలహాదారుడు దేవర నాగరాజు, కనకరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, తిరుపతిరావు, శ్రీకాంత్, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వీధుల్లో అంధకారం.. ప్రజలకు తప్పని అవస్థలు



కోటగిరి, జూలై 07, మన సాక్షి :
వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు అంధకారంలో ఇబ్బందులు పడుతున్నారు. పోతంగల్ మండల కేంద్రంలోని పాత పోతంగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో గత వారం రోజుల నుంచి వీధి దీపాలు వెలగక ప్రజలు అవస్థలు పడుతున్నారు.రాత్రివేళ విధులు ముగించుకొని ఇళ్లకు చేరే వారు చీకట్లో ఆందోళన చెందుతున్నారు.వర్షాకాలం కావడంతో పాములు, తేల్లు తిరిగే ప్రమాదం ఉంది ఇంత ప్రమాదకర పరిస్థితులను కూడా అధికారులు పట్టించుకోక పోవడం పై కాలనీ వాసులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతుంటే, మరికొన్ని కాలనీలో రాత్రివేళలో ప్రధాన వీధిలు అంధకారంగా దర్శనమిస్తున్నాయి. మరమ్మతులకు గురైన వాటిని పట్టించుకునే వారే కరువయ్యారని ప్రజలు వాపోతున్నారు.ఈ పరిస్థితుల్లో రాత్రి వేళలో రోడ్డుపైకి రావాలంటే ప్రజలు చీకట్లో బిక్కు బిక్కు మంటూ గడుపుతున్నారు. వెంటనే విద్యుత్ దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## 9న దుకాణాల వేలం పాట



శంకర్పల్లి, జులై 07,మన సాక్షి:
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫేజ్-డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలో (42) వాణిజ్య దుకాణాలకు ఈనెల తొమ్మిదవ తేదీన వేలం పాట వేయబడుతున్నాయని డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు డబల్ బెడ్ రూమ్ హౌసింగ్ కాలనీలోని నివాసితుల సంక్షేమ సంఘం సభ్యులను సంప్రదించగలరని వారు కోరారు.

## కుల్కచర్ల లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



కుల్కచర్ల, జులై 07,మన సాక్షి:
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ మరియు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ మరియు బహుజనుల నాయకుల ఆధ్వర్యంలో ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత, మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాదిగ సమాజిక వర్గం యొక్క హక్కుల కోసం పోరాట యోధుడు గా మాదిగ కు వర్గీకరణ కోసం 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అని కొనియాడారు. మాదిగ జాతి మరో అంబేద్కర్ గా మాదిగల ఆరాధ్య దైవంగా తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్రలో పోషించిన ఉద్యమ శీలి గా ఆయన సేవలు మరువలేనని ప్రశంసించారు. అలాగే మాదిగల పోరాట యోధుని మన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, మండల దళిత సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమల్ల నర్సింలు, మాజీ పంటల అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు దగ్గుల సురేష్, జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ రాథోడ్ శ్రీనివాస్ మండల అధికారి ప్రతినిధి నల్లమల మొగులయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరు వెంకటయ్య, ఉపాధ్యక్షులు దుల్లకాడి మొగులయ్య, ప్రచార కార్యదర్శి పోతగల్ల బాలకృష్ణ, బక్కని వెంకటయ్య, అంతారం హనుమంతు, పి భాస్కర్ , దోమ్మ బాబు, మంచన్పల్లి నర్సింలు, పి గోపాల్,వివిధ గ్రామాల బహుజన నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కార్మికుల కడుపుకొట్టి కార్పొరేట్లను మేపే కుట్ర..!




కల్లూరు,జులై 07,మన సాక్షి:
కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 గంటల పని దినాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తూ జీ.ఓ విడుదల చేయడం కార్మిక చట్టాలను కాలరాయడమేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు.కల్లూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని ,పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని అన్నారు.ఈ సమ్మెలో అంగన్వాడీలు ఆశా వర్కర్లు గ్రామ దీపికలు భవన నిర్మాణం కార్మికులు హమాలీలు ఆటో కార్మికులు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న అందరూ కూడా పాల్గొనాలని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు శీలం పకీరమ్మ పార్టీ నియర్ నాయకులు చింతలపూడి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నంద్యనాయక్ తండాలో వనమహోత్సవం



కొడంగల్,జూలై 07,మన సాక్షి:
కొడంగల్ నియోజకవర్గం, దౌల్తాద్ మండలం పరిధిలో గల నంద్య నాయక్ తండా గ్రామపంచాయతీలో కార్యదర్శి వినయ్ కుమార్ , మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇంటిముందు, కాళీ ప్రదేశంలో మొక్కలను నాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్, జర్నలిస్టు రమేష్, రామ్ సింగ్ నాయక్ , రాజు, అనిల్ , తదితరులు పాల్గొన్నారు.

## సీఎంతో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముచ్చట



శంకర్‌పల్లి,జులై 07,మన సాక్షి:
రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ బొటానికల్ గార్డెన్ లో సోమవారం జరిగిన వనమహోత్సవ సభా వేదిక మీద సీఎం రేవంత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కాసేపు ముచ్చటించారు. పర్యావరణ ప్రతిజ్ఞ ముగిసిన తర్వాత అంతా వారికి కేటాయించిన కుర్చీలో కూర్చున్నారు. సీఎం పక్కనే ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, యాదయ్య ఉన్నారు. ఈ గ్యాప్ లోనే క్లోజ్ గా మూవ్ అయిన యాదయ్య ఓ ముఖ్యమైన విషయం సీఎం చెవిలో పడేసినట్లు అనిపించింది. మన ఎమ్మెల్యేకు సీఎంతో ర్యాపో బాగుందని చేవెళ్ల నియోజకవర్గ శ్రేణులు సంతోషపడ్డారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత

### – జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



నారాయణపేట టౌన్, జూలై 07, మన సాక్షి :
పదోన్నతి ఉత్సాహాన్ని పెంచడంతో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ బద్రూ నాయక్ కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఎస్పీ యోగేష్ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి. రియాజ్ హూల్ హాక్, ఆర్ఐ నరసింహ, హెడ్ కానిస్టేబుల్ బద్రూ నాయక్ అల్గొన్నారు.

# రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

### – జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట,జులై 07,మన సాక్షి:
రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలుతీసుకుంటామని,మున్సిపాలిటీతో సమన్వయం చేసుకొని జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఖమ్మం అండర్ పాస్ వద్ద జిల్లా ఎస్పీ నరసింహ పోలీస్ సిబ్బందితో కలిసి రోడ్ ఆక్రమణలను పరిశీలించారు. స్థానికంగా ఉన్న వ్యాపారస్తులతో మాట్లాడి రోడ్డు ఆక్రమణల వల్ల తలెత్తే సమస్యలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లు ఆక్రమించి నిర్వహిస్తున్న వ్యాపారాలను, బోర్డులను తొలగించాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. సూర్యాపేట జిల్లా కేంద్రం వేగంగా అభివృద్ధి చెందుతుందనీ,ప్రజలు వారి అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి పెద్ద సంఖ్యలో వచ్చి పోతున్నారని దానితో జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీ బాగా పెరుగుతున్నది దానికి అనుగుణంగా పోలీసుల వాహనాల రద్దీని పునరుద్ధరిస్తూ పని చేస్తున్నారు అని తెలిపారు. రోడ్లని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదారులకు, సాధారణ ప్రజలకు, బాటసారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. దుకాణదారులు, వ్యాపారులు ఎవరు కూడా రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించకూడదని సూచించారు. రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, సంబంధిత మున్సిపాలిటి అధికారులతో కలిసి రోడ్డు ఆక్రమించిన వ్యాపారాలను తొలగిస్తామని దీనిపై జిల్లా కేంద్రంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. రోడ్లపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదారులు వారి వాహనాలను రోడ్డు మధ్యలో నిలిపివేస్తున్నారు అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఆక్రమణలను తొలగిస్తాం అన్నారు. వ్యాపారులు పోలీసు వారికి సహకరించాలని కోరారు. దుకాణ దారులు వారి దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఎస్పి వెంట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ వెంకన్న, ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు



నారాయణపేట టౌన్, జూలై 07, మన సాక్షి :
నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేటలో ఉన్న శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. సోమవారం భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, దేవాలయ నిర్వాహకులు, భక్తులతో కలిసి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి శివాజీనగర్ నుండి బహార్ పేట వరకు డప్పు వాయిద్యాలు, మేళతాళాలతో దారి పొడువున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. శ్రీ తిరుమల గుట్ట వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అసంపూర్తిగా అనేక పనులు ఉన్నాయని దేవాలయ నిర్వాహకులు తన దృష్టికి తీసుకవచ్చారని, ఆయా పనులను పూర్తి చేసేందుకు త్వరలోనే ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డిని, ఫౌండేషన్ సభ్యులను శాలువలతో, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, మన్నె గోపాల్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నర్సింహ, ఎం.సంతోష్, అశోక్, నందుకుమార్, నాగురావు, కృష్ణ యాదవ్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలను ప్రోత్సహించాలి

### – జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



జగిత్యాల,జులై 07,మన సాక్షి:
ప్రభుత్వ ఆసుపత్రిల్లో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన 50 శాతం కన్నా తక్కువగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు చేయించిన ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, సూపర్ వైజర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు.గడిచిన ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చేయించాలని ఆదేశించారు.ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారం తో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉప వైద్యాధికారి ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జైపాల్ రెడ్డి ,డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్, తరాల శంకర్, రాజేశం, శ్రీధర్ పాల్గొన్నారు.

## 33/11 కె.వి. బ్రేక్ డౌన్ పరిశీలన



నారాయణపేట టౌన్, జూలై 07, మన సాక్షి :
నారాయణపేట పట్టణం భీమండి కాలనీ దగ్గర సోమవారం 33/11 కె.వి. మెయిన్ లైన్ బ్రేక్ డౌన్ అయినందున జిల్లా కేంద్రానికి వచ్చే లైన్ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అంతరాయం లేకుండా వెంటనే అప్పక్ పల్లి నుండి వచ్చే నారాయణపేట – 1 ఫీడర్ నుండి సప్లయ్ ను పునరుద్ధరణ చేశారు. నారాయణపేట మండలం అప్పక్ పల్లి 132. కె.వి. ఉప విద్యుత్ కేంద్రం నుండి వచ్చే 33/11 కె.వి. నారాయణపేట 2 లైన్ బ్రేక్ డౌన్ ను స్థానిక ఏ.ఈ. మహేష్ గౌడ్ సిబ్బంది ని తీసుకుని వెళ్లి లైన్ వెంబడి ఈ అంతరాయాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న నారాయణపేట డి.ఈ. డి.ఎల్. నర్సింహా దగ్గర ఉండి ఈ బ్రేక్ డౌన్ పునరుద్దరణకు చేయించారు. 33/11 కె.వి. లైన్ డి.పి. దగ్గర లైన్ ఏ.వి.స్విచ్ క్లాంప్ డ్యామేజ్ అయినందున వాటిని గుర్తించి నూతన క్లాంప్ ను అమర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ.ఈ. మహేష్, ఎల్.ఐ. వెంకటన్న, లైన్ మెన్ పోలెమోని గోవింద్ రాజు , మురళీ , జె.ఎల్.ఎమ్ . సునీల్, ఆర్టిజన్ శశికాంత్, మహమ్మద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



దంతాలపల్లి, జులై 07, మన సాక్షి:సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తొర్రూర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో మురికిగుంటలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. దోమల ద్వారా వచ్చే డెంగ్యూ, చికెన్ గున్యా ,మలేరియా, మెదడువాపు లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చిన తరువాత కాకుండా రాకుండ ముందస్తుగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వర్షాకాల సమయంలో ప్రజలు వేడి వేడి ఆహార పదార్థాలు, కాచి చల్లార్చి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీని ద్వారా కొంతవరకు వ్యాధులను నివారించవచ్చు అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీల నమోదు, ఆసుపత్రిలో ప్రసవాల గురించి వైద్యాధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కవిత డాక్టర్ రమ్య, క్లస్టర్ సిహెచ్ఓ కుసుమ విద్యాసాగర్, నర్సింగ్ ఆఫీసర్ పద్మ, స్వప్న,సూపర్వైజర్ సుజాత, మంగమ్మ, బీమా, హెల్త్ అసిస్టెంట్లు మిట్టకోల సత్యనారాయణ, తల్లాడ చలపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలకేంద్రంలో అడ్మిషన్స్ ప్రారంభం..!

నారాయణపేట టౌన్, జూలై 07 మన సాక్షి :
జిల్లా కేంద్రం మినీ స్టేడియం లో ఉన్న బాల కేంద్రంలో 2025-2026 సంవత్సరంకు గాను బాల కేంద్రంలో కళాంశాలు నేర్చుకునేందుకు 5 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల విద్యార్థిని -విద్యార్థుకు అడ్మిషన్స్ ప్రారంభం అయినట్లు బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 7గంటల వరకు సితార్, తబలా, గాత్రం, నృత్యం వివిధ కళాంశాలలో శిక్షణ ఇస్తున్నట్లు ఎస్సి ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి 20రుపాయలు ఓసి, బిసి లకు 50రూపాయలు అడ్మిషన్ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశం



కేతేపల్లి,జూలై 07,మన సాక్షి:
కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కేతేపల్లి మండలంలోని బండపాలెం, కొండకింది గూడెం, తుంగతుర్తి, చెరుకుపల్లి,కాసనగోడు, బొప్పారం, గుడివాడ, ఇప్పలగూడెం,కొర్లపహాడ్ గ్రామాలలో మంజూరైన,లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో 10 సంవత్సరాలో ఇండ్ల లేక పేదలు అవస్థలు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం 3500 ఇండ్లను నకిరేకల్ నియెజకవర్గంలో కేటాయించిందని అన్నారు.ఇండ్లు వచ్చిన పేద ప్రజల కండ్లల్లో ఆనందం చూసున్నామని, గడిచిన ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ అని ఆశ చూపి ఒక్క ఊరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.
ఇంకా గ్రామాల్లో లబ్ధిదారులు ఉన్నారని, వారి అందరికి మరోక 3500 ఇండ్లు కావలని ప్రభుత్వాన్ని అడిగాం అని, తప్పకుండ తెచ్చి, పేద ప్రజల అందరికీ ఇండ్లు కట్టిస్తానని ఆయన తెలిపారు
.ప్రతి సోమవారం నాడు ప్రభుత్వం నుండి బిల్లులు పడతాయని, ఖర్చులు ఎక్కువ పెట్టుకోకుండా... ప్రభుత్వం ఇచ్చే 5 లక్షలు దాటకుండా ఇల్లు కట్టుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ డిప్యూటీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల, కేతేపల్లి ఎస్సై యు సతీష్ ఎంపీడీవో బి శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ మధుశాలిని, వ్యవసాయ అధికారి బి పురుషోత్తం, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల చెల్లింపుదారుల సంఘం ఏర్పాటుతో మెరుగైన సేవలు



శాలిగౌరారం,జులై 07,మన సాక్షి:పన్నుల చెల్లింపు దారుల సంఘం ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని సామాజిక కార్యకర్త యంపల్ల పురుషోత్తం రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వానికి ప్రతి వస్తువు పైన పన్నులు కడుతుంటే ప్రభుత్వం, అధికారులు ప్రజలకి సర్వీస్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నరని అన్నారు. అందుకే రాష్ట్రం మొత్తం మీద పన్ను చెల్లింపు దారుల హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేసి వారి తరపున ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులను చట్టం ద్వారా ప్రశ్నిస్తామని చెప్పారు. ప్రజలు వారి హక్కులను పొందే విధంగా వారు కట్టిన పన్నులు వారికే ఉపయోగపడేలా ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులను పనిచేయించే విధంగా ఈ సంఘం పనిచేస్తుందని తెలియజేశారు. త్వరలోనే కమిటీ ఏర్పాటు చేసి కార్యాచరణను ప్రకటిస్తామని రాష్ట్రవ్యాప్తంగా పన్ను లు చెల్లెస్తున్న వారికీ అందుబాటులో ఉంటామని చెప్పారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం



రామసముద్రం,జులై 07,మన సాక్షి: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో సోమవారం ఎమ్మార్పీఎస్ అధినేత, మాదిగల ఆరాధ్య దైవం, పీడత వర్గాల దీనబంధు, సమాజంలో అన్ని వర్గాల వారికి పోరాటం చేసి సంక్షేమ ఫలాలను అందించిన మహోన్నతవ్యక్తి, "పద్మశ్రీ మందకృష్ణ మాదిగ" జన్మదినం, ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని మాదిగపల్లెలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్, ఇతర అనుబంధ సంఘ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా చెంబకూరు గ్రామపంచాయతీ,దిన్నిమీద హరిజననవాడ గ్రామంలో బాణ సంచాల నడుమ జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలకు పైగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ సాధించే క్రమంలో ఎన్నో ఉద్యమ పోరాటాలను, అవమానాలను ఎదుర్కొని సాధించిన ఫలితాల గూర్చి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జి రాజేష్, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి జి. వాసు,ఎంఎస్పి మండల అధ్యక్షులు జి. సుధాకర్, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు విశ్వనాథ్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి రమేష్,రాజన్న, ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు భాస్కర్, యువసేన నాయకులు అలోక్, శ్రీనాథ్, అశోక్,మణి,రాజేష్, టి, లక్ష్మీపతి,పి.లక్ష్మీపతి,మల్లి, శీనా, మౌనీష్,శివ, బన్ని,హరి, విజయ్,ఆది,నరేష్, చింటు, వంశీ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



పెన్ పహాడ్,జూలై 07,మన సాక్షి:
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో. మండల కేంద్రంలో బైక్ ర్యాలీ తర్వాత జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అధ్యక్షతన జరిగిన. రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడారు, మోడీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశాన్ని మొత్తం కార్పొరేట్ శక్తులకు అనుకూల చట్టాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగానే పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉండే.4 లేబర్ కోడ్ లు తెచ్చారని అన్నారు.చట్టాలను రక్షించుకోవడంకోసం ఈనెల 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని 10 గంటల పని చేయాలని తెచ్చిన జీవో నెంబర్ 2 82 ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను తగలబెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు. వీరబోయిన రవి. .గుంజ వెంకటేశ్వర్లు .గుర్రం గోపాల్ రెడ్డి. మడ్డి అంజిబాబు .ధనియాకుల శ్రీనివాసు. కొండమీది రాములు. నెమ్మది పీరయ్య హమాలి. బిల్డింగ్ వర్కర్స్ ఒగ్గు జాను .చిన్నపంగి నాగరాజు .నరసయ్య .దూదియా. జగపతి. రాములు. మట్టయ్య. విజయ్ కుమార్. సైదులు. వీరస్వామి. ఏడుకొండలు. శీను నారాయణ. తదితరులు పాల్గొన్నారు...

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నల్లగొండ, జూలై 07,మన సాక్షి:నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత మహిళ పోతపాక ముత్తమ్మ మరణించినందున, మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం, నల్లగొండ జిల్లా కమిటీ పక్షాన 5000 రూపాయలు ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. నల్లగొండ నియోజకవర్గంలో నిరుపేద మాదిగ కుటుంబానికి చెందినవారు ఎవరైనా చనిపోయినచో మా నా సంఘం పక్షాన వారికి సహాయం చేస్తామని మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ తెలిపారు, మాదిగ జాతి అభివృద్ధి కోసం నిరంతరం మా సంఘం పనిచేస్తుందని అన్నారు, నల్లగొండ నియోజకవర్గంలో మాదిగ అందరూ ఐక్యంగా ఉండి జాతి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తాము అని అన్నారు.

# సుశీలమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి..!



సూర్యాపేట,రూరల్,జులై 07, మన సాక్షి:
సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన దండ ధరణీధర్ రెడ్డి, డాక్టర్ దండ మురళీధర్ రెడ్డిల తల్లి మాజీ సర్పంచ్ దండ సుశీలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆమె మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జీడి బిక్షం, ఉప్పల ఆనంద్, బైరు వెంకన్న, పుట్ట పుల్లారెడ్డి, ముదిరెడ్డి అనీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం



పెన్ పహాడ్, జులై 07,మన సాక్షి:
పెన్ పహాడ్ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొండేటి గోపి మాట్లాడుతూ మాదిగ జాతి అభివృద్ధికి, మాదిగల హక్కుల కోసం ఏబీసీడీ వర్గీకరణకు అలేపెరగని పోరాటం చేసిన మాదిగ జాతి ముద్ద బిడ్డ మందకృష్ణ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి మాతంగి సైదులు, గ్రామ శాఖ నెమ్మది సతీష్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు దాసరి శ్రీను, మాజీ అధ్యక్షులు కత్తి రవీందర్, సీనియర్ నాయకులు ఒగ్గు రవి, గూడెపురి రవి, ఒగ్గు రాములు, ఒగ్గు వెంకన్న, ఒగ్గు వీరయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తి పంట పొలాలు పరిశీలన



కేతేపల్లి,జూలై 07,మన సాక్షి:కేతేపల్లి మండల పరిధిలోని తుంగతుర్తి గ్రామంలో ప్రస్తుతం వానాకాలం సాగుచేస్తున్న పత్తి పొలాలను మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం పత్తి పంట విత్తనాలు వేసి 20-30 రోజుల దశలో ఉన్నందున, పత్తి పంటలో గడ్డి, వెడల్పటి ఆకులు గల కలుపును గుర్తించటం జరిగిందని,అను అదేవిధంగా రైతు సోదరులు సిఫారసు చేసిన నత్రజని మరియు పోటాష్ ఎరువులు నాలుగు సమ భాగాలుగా చేసి విత్తిన 20,40,60,80 రోజులకు వేయాలని ఆయన రైతులకు వివరించారు. ఈ క్షేత్ర పర్యటనలో మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం, రైతులు వెంకన్న, శోభన్ పాల్గొన్నారు.

## మనస్థాపంతో రైతు ఆత్మహత్యాయత్నం..!



మదనపల్లి, జూలై 07, మన సాక్షి: మండలంలోని బండపల్లి కి చెందిన పి చంద్రశేఖర్ రెడ్డి (28) పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. రక్త సంబంధం కలిగిన వ్యక్తులతో భూతగదా ఏర్పడింది. దీంతో మనస్థాపం చెంది ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. 108లో మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోలుకుంటున్నట్టు డాక్టర్ తెలిపారు. న్యాయం చేయాలని బాడితుడు కోరాడు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం నేరం

రామసముద్రం,జులై 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అనాలోచిత నిర్ణయాలతో చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రమేష్ బాబు స్పష్టం చేశారు. మండలంలోని నరసాపురం, ఏతూరు పల్లె గ్రామస్తుల మధ్య ఆదివారం భూ వివాదం నెలకొంది. ఇరువురూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఓ వర్గానికి చెందిన ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయమై బాదితుల ఆదివారం సాయంత్రం పోలీసుల కు పిర్యాదు చేసారు. అయితే తాము ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, వారిని అరెస్టు చేయలేదని ఆరోపిస్తూ సోమవారం ఉదయం నరసాపురానికి చెందిన బాధిత కుటుంబాల వ్యక్తులు,గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు.దీనిపై స్పందించిన ఎస్సై ఆదివారం సాయంత్రమే నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎఫ్ ఐ అర్ కాపీ నీ చూపించడంతో బాధిత కుటుంబీకులు శాంతించారు. అయితే ఎఫ్ ఐ ఆర్ లో



నిందితులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ లు లేవని ,ఎఫ్ ఐ అర్ మార్చాలని బాదితుల ఎస్సై ను డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కేసు తీవ్రతను అనుసరించి, చట్టానికి లోబడి కేసు నమోదు చేశామని, ఎవరి ఇష్ట ప్రకారం వారికి అనుకూలంగా కేసులు ,సెక్షన్లు మార్చడం కుదరదని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా గత నెలలో ఇదే సామాజిక వర్గానికి చెందిన వందలాది మంది ఓ కేసు విషయమై పోలీ స్ స్టేషన్ ను ముట్టడించి,స్టేషన్ ముందు ధర్నా చేయగా ప్రత్యేక పోలీస్ బలగాలు బలగాలతో పికెటింగ్ నిర్వహించారు. బాధితులకు, బాధితుల బంధ వులు కు చట్టం లోని అంశాలను వివరించారు, చట్ట ప్రకారం మాత్రమే విచారణ ఉంటుంది

# క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిబిరం




పెన్ పహాడ్,జూలై 07,మన సాక్షి:

మండల పరిధిలో గాజుల మల్కాపురం గ్రామంలో పల్లె దోవకానాల సోమవారం నిక్షయ్ శివిర్ క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు నిర్వహించినట్లు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపినారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ వారానికి మించి దగ్గు, దగ్గినప్పుడు పడటం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం, రాత్రిపూట జ్వరం రావడం, ఆకలిగా లేకపోవడం, వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేసి వివిధ గ్రామాలలో జరుగుతున్న టీవీ నివారణ క్యాంపులలో పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. టీవీ క్షయ వ్యాధి సోకినవారు 6 నెలల మందులు వాడుట ద్వారా పూర్తిగా నయమవుతుందన్నారు. దీనిని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణించే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్త గా ప్రజలకు వ్యాధిపట్ల అవగాహన కల్పించి పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. మహమ్మదాపురం గ్రామంలో58మంది నుండి తెమడ (కల్లె) నమూనాలను సేకరించి సి బి నా ట్ ల్యాబ్ కు పంపించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో భూతరాజు.శ్రీనివాసులు ఎం పి హెచ్ ఈ ఓ లింగాల రాజు, ఎల్ టి ఫ్రీన్సి , ఎస్ టి ఎస్ ఎన్ వెంకటరమణ, ఎం పి హెచ్ ఎ నాగలక్ష్మి, ఎం పి హెచ్ ఏ ఎఫ్ జయశ్రీ, ఆశాకార్యకర్తలు రమాదేవి రమణ శారద అలివేలు లలిత మరియు, గ్రామ పంచాయతీ కార్యదర్శి . గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మై హెూమ్ కు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు..!




మేళ్లచెరువు, జులై 07,మన సాక్షి:

మేళ్లచెరువు మండల కేంద్రంలోని మైహెూం సిమెంట్స్ కు ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు దక్కింది. మేళ్లచెరువు,చౌటపల్లి, వేపల మాధవరం సున్నపు రాయి గనులకు 2023-24వ సంవత్సరానికి భారత దేశ స్థాయిలో అత్యుత్తమమైన ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను మైహెూం పరిశ్రమ దక్కించుకున్నది.ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రం జైపూర్ నందు జరిగిన ప్రభుత్వ అధికారిక కార్యాక్రమములో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ జూపల్లి రంజిత్ రావు,యూనిట్ హెడ్ యన్. శ్రీనివాసరావు ఫైవ్ స్టార్ అవార్డులను అందుకొన్నారు.ఈ సందర్భంగా సంస్థ యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పరిశ్రమకు చెందిన మూడు గనులకు ఒకేసారి ఫైవ్ స్టార్ట్ రేటింగ్ అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని, సంస్థ చేపట్టిన సస్టైనబుల్ డెవలప్ మెంట్, మినరల్ కన్జర్వేషన్, పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకొన్న చర్యలు అలాగే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగంలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డు అందుకున్నట్లు ఆయన తెలిపారు.గనుల పరిరక్షణ కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సూచనలను పాటిస్తూ శాస్త్రీయమైన పద్ధతులను అవలంబించడం అలాగే ఉద్యోగులు, కార్మికుల యొక్క సమిష్టి కృషి తో ఇటువంటి ప్రతిష్టాత్మకమైన అవార్డులు అందుకోవటం సాధ్యపడిందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులను కార్మికులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మైన్స్ జనరల్ మేనేజర్ శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# శ్రీవీరాంజనేయ స్వామి తిరుణాళ్ళు.. ఉట్లోత్సవం

రామసముద్రం,జులై 07,మన సాక్షి:అన్నమయ్య జిల్లా రామ సముద్రం మండలం లోనికనగాని గ్రామంలో వెలిసిన అతి పురాతన శ్రీ వీరాంజ ంజనేయ స్వామి తిరుణాళ్ళు ఉట్లోత్సవం అత్యంత వైభవం గ్రామ స్థులు నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి



ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.సోమవారం ఆలయ అర్చకులు అచ్యుతరావు శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం లో స్వామి వారికి పలు రకాల పుష్పా లతో అలంకరణ చేసి అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శనం బాగ్యం కల్పించారు.అర్చకులు భక్తులకు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కనులు పండువగా ఉట్లోత్సవం జరిగింది. ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు గ్రామస్థులు ఆధ్వర్యంలో పూజలు చేసి ఉట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఉట్లోత్సవం నకు తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తిరుణాళ్ళు తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఉట్లు మాను వితరణ చేసిన వారికి ఉట్లు మాను తయారు చేసిన వారికి శాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు. అలాగే రాత్రి కనగాని గ్రామ పురవీధుల్లో శ్రీ సీతా రామాంజనేయులు పుష్ప పల్లకి పై ఊరేగింపు స్వామివార్లకు పురవీధుల్లో భక్తులు మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**- అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలి**

**- ప్రజావాణిలో 95 ధరఖాస్తులు**

**- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట,జులై 07,మన సాక్షి:

నూతన రేషన్ కార్డులు ప్రారంభించుటకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రియల్ 14 న తిరుమలగిరి కి విచేస్తున్న సందర్భంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సి యం పర్యటనకి సంబంధించి అధికారులకి కేటాయించిన భాద్యతలు సక్రమంగా నిర్వహించి సి యం పర్యటనని విజయవంతం చేయాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా ఆర్జిదారులకి సరియైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తులలో భూ సమస్యల పై 47, ఎంపిడిఓ లకి 13,డి పి ఓ 10,శాఖలకు సంబందించినవి 25 మొత్తం 95 మొత్తం ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబందిత అధికారులకి పంపించటం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ పిడి వివి అప్పారావు, డి పి ఓ యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డి ఈ ఓ అశోక్, సి పి ఓ కిషన్, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస నాయక్, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజత పథకం సాధించిన పిల్లలమర్రి అథ్లెట్

సూర్యాపేట,రూరల్,జులై 07,మన సాక్షి:ఇటీవల హనుమకొండలో తెలం గాణ రాష్ట్ర స్థాయి ట్రయాథ్లాన్ అండర్ 14, 10, 12 సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో సూర్యాపేట జిల్లా పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భోగరాజు హరినాథ్



రజత పథకం సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు, సూర్యాపేట జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం పిల్లలమర్రి పాఠశాలలో రజత పథకాన్ని సాధించిన క్రీడాకారున్ని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం కోచ్ చెరుకు వెంకటేష్ ను సన్మానించారు.

# భూ వివాదంలో ఘర్షణ ఘటన స్థలాన్ని పరిశీలన



రామసముద్రం,జూన్ 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా భూవివాదంలో నరసాపురం, ఏతురు పల్లి గ్రామాల మధ్య ఘర్షణ జరిగింది. సోమవారం వివాదాస్పద స్థలాన్ని ఎస్సై రమేష్ బాబు పరిశీలించారు. స్థల వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలు గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని, స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఈ భూ వివాదం ఘర్షణ సంఘటనలో మండలంలోని ఏతూరు పల్లెకి రమణ మరి కొందరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఊలపాడు పంచాయతీ నరసాపురం గ్రామం,ఏతురుపల్లె గ్రామాలకు చెందిన కొందరు భూ వివాదం దాడి చేసుకున్నారు. దీంతో నరసాపురం గ్రామానికి చెందిన ఐదు మందికి తీవ్రగాయాలు అయ్యాయి.బాధితులు పిర్యాదు మేరకు నిందుతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. రమేష్ బాబు తెలిపారు.

# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలకు తరలిరావాలి

రామసముద్రం,జులై 07,మన సాక్షి:

అన్నమయ్య జిల్లా మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు ఈనెల 8న మంగళవారం నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కేశవ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదినం సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్ననన్నారు.

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ సర్వనాశనం



సూర్యాపేట, జులై 07,మన సాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ నిబంధనలను సవరించి ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ చేయించు కునేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు బఫర్ జోన్ ను 30 మీటర్ల నుండి 200 మీటర్ల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల ఎన్నో ఏళ్ల క్రితం స్థలాలు కొనుక్కున్న వాటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ పై పునర్ ఆలోచించి పాత నిబంధనలను కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ ప్రజలకు పెనుబాంంగా మారిందని ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. గతంలో ఆన్లైన్లో ప్లాట్లకు ఎల్ ఆర్ ఎస్ కోసం 10,000 రూపాయలు చెల్లించిన నేడు ఆన్లైన్లో ఆప్షన్లు లేకపోవడంతో ఎంతోమంది తీవ్ర మనోవేదన గురవుతున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు మహంకాళి ప్రణీత్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె బాబా, జిల్లా ఉపాధ్యక్షుడు, కోడి లింగయ్య, మద్దిరాల సతీష్, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ రహదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు ఐతగాని మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి గిరీశం, పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పట్టేటీ కిరణ్,జిల్లా ఉపాధ్యక్షుడు కిషోర్ కుమార్, నరేష్ సారగండ్ల కోటేష్ రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే ఎస్సీ వర్గీకరణ



శాలిగౌరారం,జులై 07,మన సాక్షి:

ఎం ఆర్ పి ఎస్ వర్గీకరణ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ కృషి ఫలితంగనే అయ్యిందని ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ అన్నారు .ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవాన్ని శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శాలిగౌరారం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బట్ట చిన సైదులు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ ముఖ్య అతిథిగా హాజరై మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా జండా ఆవిష్కరించి మాట్లాడారు. 31 ఏళ్ల ఉద్యమ ప్రస్తావన లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సాధించిన ఫలితాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆయన చేసిన సేవలు ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బట్ట సైదులు,బట్ట శ్రీను, తాటిపాముల జానయ్య , చింత ధనంజయ, వేముల గోపినాథ్, బట్ట నరసింహ, తాటిపాముల సైదులు,బట్ట లక్ష్మీనారాయణ, కారుపాటి అంబేద్కర్, బాకీ వెంకన్న, గద్దపాటి అరవింద్, పెండ్యాల వెంకన్న, రాచకొండ గణేష్,వేముల శ్రీకాంత్,బట్ట గణేష్, బట్ట రఘు, బట్ట కిరణ్, మాగి నాగయ్య, కొప్పుల సుధాకర్, బట్ట యోగేష్ కుమార్, ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌గ్రేషియా,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదని గిరిజనుల ఆందోళన..!



నల్లగొండ ,జూలై 07, మన సాక్షి:

జూన్ 12న నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రిలోగర్భిణీ స్త్రీ డెలివరీ కాగా తల్లి శిశువు ఇద్దరూ డాక్టర్ల నిర్లక్ష్యం వలన మరణించారని ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు గతంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అయితే ప్రభుత్వం స్పందించి నలగొండ ఆర్డిఓ ను ధర్నా వద్దకు పంపించి డాక్టర్ల మీద చర్య తీసుకుంటాం తాత్కాలిక ఉన్న ఎక్స్‌గ్రేషియా ఇస్తాం మృతురాలి భర్తకు కాంటాక్ట్ పద్ధతిలో ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చి ఆందోళనను విరమింప చేశారు. అయితే సంఘటన జరిగి దాదాపు నెల రోజులు కావస్తున్న ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో సోమవారం ఆ కుటుంబ సభ్యులు బంధువులు గిరిజన నాయకులు కలెక్టర్ ను కలవడానికి వచ్చారు. అయితే కలెక్టర్ తమను గన్మెన్ల ద్వారా బయటికి పంపించారని అవమానించారని ఆరోపిస్తూ ఆందోళన చేశారు. తమకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వెంటనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు



శాలిగౌరారం,జూలై 07,మన సాక్షి:

అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరీ చేస్తుందని శాలిగౌరారం సింగల్ విండో ఛైర్మెన్ తాల్లూరి మురళీ అన్నారు. శాలిగౌరారం మండలం మాధారం (కలాన్) గ్రామంలో మొదటి విడుతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో సింగల్ ఛైర్మెన్ చైర్మన్ తాళ్లూరి మురళి, డైరెక్టర్,బీసీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల రవి ,మాజీ ఎంపీటీసీ నోముల జనార్ధన్ , గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి పరుశరాములు పాల్గొని మాట్లాడారు. ఇండ్లు మంజూరు అయిన వారు వెంటనే నిర్మించుకోవాలని కోరారు. హౌసింగ్ ఏఈ శ్యామ్, గ్రామ కార్యదర్శి బండారు శివ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

వేములపల్లి,జూలై 07, మన సాక్షి:

మండలంలోని రావులపెంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మొండికత్తి కిరణ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ కోసం అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిష హెూటల్ పై పోలీసుల తనిఖీలు



మన సాక్షి, జూలై 7 మిర్యాలగూడ :

నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని హెూటల్ పై రూరల్ పోలీసులు దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. అక్రమంగా నిల్వ ఉన్న మద్యం బాటిలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్ర నగర్ కాలనీలో రైల్వే స్టేషన్ రోడ్డు పక్కన ఉన్న శబరిష హెూటల్, టిఫిన్ సెంటర్ వద్ద హెూటల్ యజమాని అక్రమంగా బీర్లు విస్కీ అమ్ముతున్నారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించారు. కాగా హెూటల్లో సుమారుగా 31 లీటర్ల వివిధ రకాల మద్యం, 28 లీటర్ల వివిధ రకాల విస్కీ బాటిల్ ఉన్నట్లుగా గుర్తించారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసిన పోలీసులు హెూటల్ యజమాని బాణాల శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇళ్ల స్థలాలపై హక్కులు కల్పించి న్యాయం చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ప్రజావాణిలో తుర్కగూడెం గ్రామ దళితుల వినతి




నల్లగొండ, జులై 07, మన సాక్షి:

మునుగోడు మండలం తుర్క జిగూడెం గ్రామంలో గత 45 సంవత్సరాలుగా తాము కబ్జా మీద ఉన్న ఇండ్ల స్థలాలపై హక్కులు కల్పించి న్యాయం చేయాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన దళితులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు దళితులు మాట్లాడుతూ. తాము కబ్జా మీద ఉన్న స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినారు అని ఇంకా సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండడంతో అందులో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కట్టాలని ప్రభుత్వం భావించిందని అయితే ఆ స్కూలుకు ఆ స్థలం సరిపోనందున కొంతమంది సుమారు 5 ఎకరాల స్థలాన్ని వ్యవసాయ సేద్యం కోసం కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. అయితే తాము నివసిస్తున్న స్థలం పక్కన తమ గ్రామానికి అవసరమయ్యే మోడల్ స్కూల్, హాస్పిటల్, హాస్టల్, క్రీడాస్థలం, పార్కు, లు ఏర్పాటు చేస్తే తమకు అభ్యంతరం లేదని తెలిపారు. తమ యొక్క ఇండ్లకోట్టాలను రేకుల షెడ్లను తొలగించి దౌర్జన్యంగా స్థలాని కబ్జా చేయాలని చూస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . తాము 40 సంవత్సరాలుగా కబ్జా మీద ఉన్నామని తమకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో తుర్కగూడెం గ్రామానికి చెందిన దళితులు ఎం అంశమ్మ. ఏ సైదులు. ఎం మల్లీశ్వరి. ఎన్ శంకర్. కే సత్తయ్య .ముత్తయ్య. జే రమేష్. జే రజిని. డి శ్రీను దుర్గయ్య. తదితరులు సుమారు 100 మంది పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక... మొహర్రం..!



కంగ్టి, జులై 07, మన సాక్షి:

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్, ఘనపూర్, ముర్కుంజాల్, జంమ్గి కే, జంమ్గి బి, బాన్సువాడ, దామరగిద్ద, కంగ్టి, దెగుల్ వాడి , నాగూర్ కే, అన్ని గ్రామాల్లో సోమవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తడ్కల్ గ్రామంలో బీబీఫాతిమ, ఫిర్లను ఊరేగింపు నిర్వహించారు. హిందూ ముస్లింలు కలిసి మెలిసి జరుపుకునే పండుగలలో " మొహర్రం " (పీర్ల) పండుగ ముందు వరుసలోనే ఉంటుంది. ముస్లిం సోదరులు కంటే చాలాచోట్ల హిందువులే భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలతో ఈ పండుగ జరుపుకుంటారు. హస్సేన్ హుస్సేన్ త్యాగమే మొహర్రం అని అంటారు.పీర్లకు మలీదా, షర్బత్,రోట్ ,చోంగె,జిలేబీ,బూందీ, కొబ్బరి కుడకలు,దట్టీలు, పిర్లకు ప్రసాదంగా సమర్పిస్తారు.కర్బలా మైదానంలో జరిగిన యుద్ధంలో వీర మరణం పొందిన హస్సేన్ ,హుస్సేన్ , సోదరుల సంస్మరణార్థం ముస్లింలలో ఒక వర్గం ప్రజలు 10 రోజులు నిరసన దినాలుగా పాటిస్తారు. నల్ల బట్టలు ధరించి ఆ సోదరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ బాధపడుతుంటారు.

మొహర్రం పండుగ.. ప్రత్యేకత ఇదే:మొహర్రం అనేది ముస్లింలకు అత్యంత ముఖ్యమైన, పవిత్రమైన మాసం. ఇది పండుగ కాదు.. ప్రధానంగా శోకదినం, త్యాగాన్ని స్మరించుకునే సమయం.మొహర్రం కేవలం ముస్లింలే కాకుండా, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ జరుపుకుంటారు.అని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు చుట్టుపక్కల గ్రామల ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఏసీబీ అధికారులకు చిక్కిన సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దార్..!



నల్లగొండ, జులై 07 ,మన సాక్షి:

మిర్యాలగూడ సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జావిద్ ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. సివిల్ సప్లై శాఖ సీజ్ చేసిన వాహనాలను విడుదల చేసేందుకు బాధితుడు నుండి 70 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు అయితే జావీద్ గతంలోనే అవినీతి ఆరోపణలపై కలెక్టర్ సస్పెండ్ చేయడంతో ఆయన పరార్ లో ఉన్నాడు ఏసీబీ అధికారులు నాలుగు రోజులు ఆయన కోసం గాలించి ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్లోని సివిల్ సప్లై కార్యాలయంలో ఏసీబీ సోదాలు దాడులు జరిపి అవసరమైన పత్రాలను సేకరించారు. జావిద్నునాంపల్లి కోర్టులో హాజరుపరచనున్న ఎసిబి అధికారులు

# రోడ్ల మీద మటన్ వ్యాపారులను నిరోధించండి..!

## ప్రజావాణిలో కలెక్టర్ కు ఆరెకటిక సంఘం వినతి



నల్లగొండ, జులై 07, మన సాక్షి:
ఆదివారం పట్టణంలోని ఎక్కడపడితే అక్కడ రోడ్లమీద మేకలను గొర్రెలను పొట్టేళ్లను కోస్తూ మటన్ వ్యాపారం చేస్తూ తన పొట్ట కొడుతున్న వారిని ,వ్యర్థాలను రోడ్ల మీదనే వేస్తూ పర్యావరణ పరిరక్షణకు తూటు లు పొడుస్తున్న వారిని నిరోధించాలని ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఇలా త్రిపాటికి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం అధ్యక్షుడు శంకర్ జి మాట్లాడుతూ తాము మాదిగలను అద్దెకు తీసుకొని వేల రూపాయల అద్దె చెల్లిస్తూ ప్రభుత్వం నుండి లైసెన్స్ తీసుకొని పర్మినెంట్గా మటన్ వ్యాపారం చేస్తూ జీవిస్తున్నామని. అయితే ఇటీవల గ్రామాల నుండి పట్టణంలోని వివిధ కాలనీల నుండి వచ్చిన వారు ఎలాంటి ప్రభుత్వ లైసెన్స్ కానీ మున్సిపాలిటీ అనుమతి కానీ లేకుండా ఆదివారం రోడ్లమీద ఎక్కడపడితే అక్కడ మేకలను కోస్తూ వ్యాపారం చేస్తున్నారని వారి వలన తమ వ్యాపారం తగ్గుతుందని వాపోయారు. తమకు ఆదివారం మాత్రమే బాగా గిరాకీ ఉంటుందని ఆరోజు తాత్కాలికంగా కొంతమంది రోడ్లమీద మటన్ వ్యాపారం చేస్తున్నారని వారిని నిరోధించాలన్నారు. తాము మటన్ వ్యాపారం నమ్ముకునే బతుకుతున్నామని తమ బతుకులు ఆగం చేయవద్దన్నారు. రోడ్లమీద మటన్ వ్యాపారం చేసే వ్యాపారులను నిరోధించాలని వారు కలెక్టర్ ను కోరారు, లేని పక్షంలో తాము తమ పిల్లలు పస్తులు ఉండాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు పశుసంవర్ధక శాఖ అధికారులు రోడ్లమీద మటన్ వ్యాపారం చేసే వారిపై దాడులు చేసి వారి వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు.

# తడ్కల్ లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భవ దినోత్సవం



కంగ్టి, జూలై 07, మన సాక్షి :-
కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో సోమవారం ఎమ్మార్పీ ఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రిజర్వేషన్ కోసం అనేక పోవటం చేశారని గుర్తు చేశారు. దశాబ్దాల పోరాటంలో ఏబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటం వెలకట్ట లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు చిలుక గంగారం, రాములు, చిన్న రాజు, సాయిలు,జైపాల్, మారుతి భూమయ్య సాయిలు రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# ఆటో కార్మికులు తరలిరావాలి



సూర్యాపేట,జూలై 07,మన సాక్షి:రవాణా రంగ రక్షణకు ,కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు బీజేపీ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 9 న జరిగే సార్వత్రిక సమ్మెలో రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ పాల్గొనాలని సూర్యాపేట జిల్లా ఆల్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్,వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు సట్టు యాదగిరి, యం. రాంబాబు కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వివిధ ఆటో అడ్డాల వద్ద సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ బీజేపీ కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత కార్మికుల హక్కులను హరించి వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గడ్డిపల్లి కిషోర్, మాసారం సైదులు,నగేష్, సైదా, బి. వెంకన్న బచ్చలకూరి రాంబాబు, మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులను ఆదుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలం

**– మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**



మిర్యాలగూడ, జూలై 07, మన సాక్షి:
యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణంలో భాగంగా భూములను కోల్పోయిన భూనిర్వాసితులను ఆదుకోవడంలో రేవంత్ సర్కార్ విఫలమైందని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విమర్శించారు. భూనిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటంలో ఘోరంగా విఫలమైందన్నారు. సోమవారం దామరచర్ల మండలంలో వీర్లపాలెం గ్రామపరిధిలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటు నిర్మాణానికి భూములు ఇచ్చిన తాళ్ళవీరప్పగూడెం గ్రామ రైతులతో ఆయన సమావేశమయ్యారు. మాజీ ఎంపీటీసీ రాయికింది సైదులు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భాస్కర్ రావు మాట్లాడారు. కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్న సమయంలో యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదన వచ్చిందన్నారు. ఆ సమయంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నానని చెప్పారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతి , యువకులకు ఉపాధి కల్పనతో పాటుగా ఈ ప్రాంత సంపూర్ణ అభివృద్ధి కోసం యుద్ధప్రాతిపదికన నిరంతరాయంగా భూసేకరణ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో రైతులందరిని ఒప్పించి వారి సాగు భూములను యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం ఇప్పించడం జరిగిందన్నారు. ఒక గ్రామపంచాయతి పరిధిలోని వారి భూములను, ఇండ్లను కూడా తీసుకొని ఖాళీ చేయించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద వారికి శాంతినగర్ గ్రామంలో వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా తాళ్ళవీరప్పగూడెం గ్రామంలో ప్రధానంగా ప్రజలు, రైతులు ఆరోజు భూసేకరణకు అవాంతరం తెలిపితే అప్పటి విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా మంత్రి జగదీష్ రెడ్డితో పాటు ప్రస్తుత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో తాను స్వయంగా మాట్లాడి గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గంపూడి నారాయణ రెడ్డి, యూసుఫ్, అంగోతు హాతీరాం నాయక్, కటికం సైదులు రెడ్డి, సోము సైది రెడ్డి, దారగని వెంకటేశ్వర్లు, కొనకంచి సత్యనారాయణ, కొనకంచి నర్సయ్య, నల్లబద్దీ సైదయ్య, గోవిందు, కందుల నాగి రెడ్డి, ప్రకాష్ నాయక్, పర్షియా నాయక్, లింగిరెడ్డి హానిమి రెడ్డి,నేనావత్ బాలు నాయక్, కొటియ నాయక్, వినోద్ నాయక్,అనిల్ నాయక్, సురేష్ నాయక్ గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ల తయారీ విద్యార్థుల్లో సృజనాత్మకత శక్తి పెరుగుతాయి..!




నల్లగొండ,జూలై 07, మన సాక్షి:
భౌతికశాస్త్రం,జీవశాస్త్రం, గణితశాస్త్రం ల అవగాహనకు పోస్టర్లు ఎంతో ఉపయోగపడు తాయని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. సోమవారం కళాశాలలోని భౌతిక శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఊయోగార్థం భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, గణితశాస్త్రం, సాంఘికశాస్త్రం విద్యార్థుల కోసం విభిన్న రకాల పోస్టర్లను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోస్టర్ల తయారీ కోసం నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగము యూత్ ఫర్ సేవ నల్గొండ వారితో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం అభినందనీయమని అన్నారు. ఏ శాస్త్ర అవగాహనకు అయినా పోస్టర్లు చాలా ప్రధానమని అన్నారు. భవిష్యత్ లో సాంఘిక దూరాచాచారాలను, మూఢనమ్మకాలను రూపుమాపడానికి కూడా పోస్టర్లను తయారు చేయాలని సూచించారు. ఇలాంటి పోస్టర్ల తయారీ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ పోస్టర్లన్నింటిని యూత్ ఫర్ సేవా నల్లగొండ వారి సహకారంతో నల్గొండ లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా డిస్టిక్ కోఆర్డినేటర్ స్వామి, భౌతికశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు ఎం వెంకట్రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి




మిర్యాలగూడ, జూలై 07, మన సాక్షి:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల కాలంగా ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ అనేది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యా అవకాశాలను అందించడానికి భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అది ఎవరి బిక్ష కాదని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఉన్నత విద్య అందుకుని ఈ సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉండటం ద్వారానే ఈ సమాజాభివృద్ధి సాధ్యమవుతుందిన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి 8000 కోట్లుపై ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఈరాష్ట్రంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల బకాయిలను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా డివిజన్ అధ్యక్షులు జగన్ నాయక్ జిల్లా కమిటీ సభ్యులు న్యూమాన్ ప్రసన్న సంపత్ డివిజన్ ఉపాధ్యక్షుడు అనిల్ డివిజన్ కమిటీ సభ్యులు అఖిల్ కోటేష్ సాయి మణి బన్నీ తరుణ్ కిరణ్ వెంకటేష్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## అఖిలపక్ష సమావేశంలో డబ్బికార్



మిర్యాలగూడ,జూలై 07, మన సాక్షి:
కార్మిక వ్యతిరేక చట్టాలను నివసిస్తూ ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆయా కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను తీసుకువచ్చిందని ఆరోపించారు దానివల్ల కార్మికులకు పనిభారం పడడంతో పాటు కార్మికుల సంక్షేమం నిర్వీరమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటలు పెంచడంతోపాటు, కార్మికుల హక్కులను కాలరాసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకునేందుకు అన్ని కార్మిక సంఘాలు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టిందని అన్ని కార్మిక సంఘాలు కార్మికులు అత్యధికంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య, రాయ సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సయీద్, బి ఆర్ ఎస్ వి నాయకులు దుండిగల అంజయ్య, టి ఎన్ టియూసి అంజిబాబు, ఐఎన్టీయూసీ అధ్యక్షులు చాంద్ పాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, సుకన్య, బిక్షం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana, and Published at H.no 28-891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana. "Editor: MALLE NAGI REDDY, RNI NO. TELTEL/2022/83470 Cell: 9666924232. gmail id: manasakshi.in@gmail.com